THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

101964

Regd. No. H. 92

సంవత్సరానికి రు 27-00
అర్ధ సంవత్సరానికి 14-00
మూడు నెలలకు 7-00
విడిగాపి 7 పైసలు
ఆదివారం సంచిక 10 పైసలు
మూడు నెలలకు తక్కువకు చందా పిమలేబడదు.

సంపుటి: 19 సంచిక: 81 ** హైదరాబాదు, మంగళవారం 29-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

ఐర్మా భూభాగంలోకి వెయ్యిమంది మిజోల ప్రవేశం

న్యూఢిల్లీ, మార్చి 28

ఈ నెల రెండవ వారంలో దాదాపు వెయ్యిమంది మిజోలు ఐర్మాభూభాగములో ప్రవేశించి ఉంటారని వీరు లోకసభలో విదేశ వ్యవహారాలమంత్రి స్వర్ణ సింగ్ ఒక ప్రశ్నకు వ్రాతమూలకముగా సమాధానమిచ్చారు. మిత్రదేశమైన ఐర్మాలో వీరు ప్రవేశించడము వల్ల వారికి సమస్యలేర్పడి ఉంటవచ్చని మిజోలు ఉద్యమకారులు ప్రభుత్వం సంతోషించడంలేదని ఐర్మా ప్రభుత్వ సహకారంతో మిజోలవిషయమై తగుచర్య తీసుకొనబడుతుందని స్వర్ణ సింగ్ తెలిపారు.

1965 ఉత్తమ తెలుగు చిత్రాల అవార్డులు పొందినవారిని వాణీఫిల్మ్స్ వారు ఇటీవల సన్మానించారు. నిర్మాత దాదాపు బాంచి మేనేజింగ్ డైరెక్టరు ఎ. యస్. ఆర్. ఆంజనేయులు రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ గురుమూర్తిని విజయవాడ బాంచి మేనేజింగ్ డైరెక్టరుకి వెంకటేశ్వరరావు అంతస్థులు చిత్రం డైరెక్టరు వి. మధుసూదనరావునుపుష్పమాలంకృతంచేస్తుండటం దీనిలో చూడవచ్చును. మధ్యన భారత ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షులు, ఎ. యల్. శ్రీనివాసన్ కలరు.

మంత్రుల భగవద్భక్తి

శాసనసభలో శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ఛలోక్తి

హైదరాబాదు, మార్చి 28

రైతు సమస్యలంటే, భగవంతుని సమస్యేనంటుంటారు ముఖ్యమంత్రి శాసనసభలో మిత్రవాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి అన్నారు.

దీనికి వీరు ఒక ఉదాహరణను కూడా చూపారు

పెనుగొండనుండి పుట్టపర్తి కాయి బాబా ఆశ్రమం వరకూ 21 మైళ్ళ పొడవున విద్యుచ్ఛక్తి లైన్ వేశారు. ఈ లైనుకు అరమైలు దూరంలోవున్న సుమారు రెండువందల బావుల రైతులూ విద్యుత్తుకు ఫరాకు అప్లికేషనులు పెడితే అన్నీ నిరాకరించబడినట్టు శ్రీ రెడ్డి శాసనసభలో చెప్పుకొచ్చారు.

ఆర్.టి.సి. బస్సులు నడవక ప్రజలకు అసౌకర్యం

విద్యుచ్ఛక్తి నీటిసరఫరాకు భంగం కలుగనస్థితి

హైదరాబాదు, మార్చి 28

దాదాపు 80 వేల మందికి పైగా రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను విద్యుచ్ఛక్తి, వాటర్ వర్క్సు, పిడబ్ల్యుడి, వర్క్‌షాపు పనివారల కరువు భత్యం హెచ్చింపు మొదలగు తమ కోర్కెల సాధనకై నేడు సమ్మె జరిపారు. ప్రధానంగా బస్సులు లాంటి కొన్ని పారిశ్రామిక సంస్థల పనివారలు గూడా వీరి కోర్కెలపట్ల సానుభూతిని ప్రకటిస్తూ నేడు సమ్మెలో పాల్గొన్నారు. ఈవిధంగా సానుభూతిని ప్రకటిస్తూ సమ్మెను చేసినవారి సంఖ్య వేడువేలవరకు ఉంటుంది, దాదాపు 82 కార్మిక సంఘాలు వీరిని కంట్రోలు చేస్తున్నాయి.

గతరాత్రి తమ కోర్కెలగూర్చి తుది నిముషంలో పరిష్కారం కుదరడంవల్ల వాల్గులతల మంది ఎస్. టి. సి. లు ఉపాధ్యాయులు వాల్గనవతరగతి ఉద్యోగులు నేడు సమ్మెచేయలేదు.

గుంటూరులో ఆర్.టి.సి పనివారలంతా నేడు పనిమానివేశారు. ఈ రోజు బస్సుస్టాండు నిర్మానుష్యంగా సందడిలేకుండా కాళ్ళాడింది. ఆర్.టి.సి వర్కర్లు ఇతర పరిశ్రమలవారు నివాసాలుచేస్తూ పెద్దఎత్తు రేగింపు నిర్వహించి ప్రధానమంత్రి శ్రీ నందా, రక్షణ మంత్రి శ్రీ చవాన్ కు తమ కోర్కెలు తెలిపారు. గుంటూరులోపూర్తి హర్తాల్ జరిగింది. బస్సులు రిక్షాలు ఏవీ నడవలేదు. హైదరాబాదు సికింద్రాబాదు జంటనగరాలలోను ఇతర దీర్ఘపాట్ల పయినను నేడు ఆర్. టి. సి. బస్సులు రెండువేలు పనిచేయకుండన రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు మూడున్నర లక్షల రూపాయలరాబడి నష్టమైంది. ఆర్. టి. సి. బస్సులు పయి జంటనగరాలలో రోజుకు నగటున యేడులక్షల ప్రయాణికులు రాకపోకల సాగిస్తుంటారు, కార్పొరేషన్ ఉద్యోగులు 20 వేల మంది లోనను కరువుభత్యం హెచ్చింపు కోరుతున్నారు. గుంటూరులోనేకాక కర్నూలు ఏలూరు మరి పట్టణాలలోను డిపోలలో కూడా పూర్తి హర్తాల్ జరిగింది.

నేడు మూడువేల పదుకుండల మంది విద్యుచ్ఛక్తి వాటర్ వర్క్సు పిడబ్ల్యుడి, వర్క్‌షాప్ పనివారలు కరువుభత్యం హెచ్చింపుకై నేడు సమ్మెజరిపారు. వీరి సమ్మెవల్ల విద్యుచ్ఛక్తి నీటి సరఫరాకు ఎట్టి అంతరాయం కలుగలేదు. -----

నాగభూమి భారత దేశాంతర్భాగం

అని వాగులకు కేంద్రంనన్న చెబుతున్నట్లు విదేశాంగమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28

బాంగ్లాదేశ్ భారతదేశాంతర్భాగమని ప్రస్తుత ముఖ్యమంత్రి షేఖ్ ముజిబుర్ రెహ్మాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వహించే వేళకు అధికారిణి వారుకు కేంద్ర ప్రభుత్వము సర్వదెబుతుందని రాజ్యసభలో విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు చెప్పారు.

సమస్యలు గలిగితే, భారత పౌరసత్వ కేంద్రకు వస్తుందని, కనుక మైతే పురోగామార్గాన్ని అనుసరించక తప్పదని మంత్రి చెప్పారు. -----

బంగారం పట్టివేత

హైదరాబాదు, మార్చి 28

హైదరాబాదులోని సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు కార్యాలయఅధికారులు గతసంవత్సరము కస్టమ్సుచట్టం కింద 75 కేసులను పట్టుకున్నారు. 404 కిలోగ్రాములు బంగారాన్ని, 898 విదేశీ వస్తువులను స్వాధీనపరచుకున్నారు. స్వాధీనపరచుకున్న బంగారము విలువ సుమారు 2 కోటి 80 వేల రూపాయలుంటుంది. 1962 సంవత్సరపు బంగారం కంటోలు నిబంధనలకు వ్యతిరేకంగా 1965లో 581 కేసులు పట్టుకోటం జరిగింది.

దక్షిణ రాష్ట్రాల విద్యుత్తుధరకాలకు కేంద్రం సమాన పెట్టుబడి

అవసరమని శాసనసభలో ముఖ్యమంత్రి పునరుద్ఘాటన: విద్యుచ్ఛక్తి పద్దుల ఆమోదం —

హైదరాబాదు, మార్చి 28

దక్షిణదేశంలోని నాలుగు రాష్ట్రాలకు సమానంగా విద్యుచ్ఛక్తి సరఫరాఅవసరమని. ఆంధ్రప్రదేశ్‌కు కైవేలీ (మద్రాస్)లో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి కాని. కేంద్ర సహాయంతో నిర్మించబడుతున్న ఏఇతర ప్రాజెక్టులనుండి కాని విద్యుచ్ఛక్తి సమానంగా సరఫరా కావాలని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు.

నేటిఉదయం ముఖ్యమంత్రి 1966-67 విద్యుచ్ఛక్తి కింద రూ 5,23,88,400 విద్యుచ్ఛక్తి పథకాలకింద రూ. 14,64,02,800 పద్దులు శాసనసభలో ప్రవేశపెట్టారు.

మూడో ప్రణాళికాంతానికి కూడా మనరాష్ట్రం విద్యుచ్ఛక్తి విషయంలో వెనకబడి వుండగలదని, కొత్తగూడెములో వచ్చే బొగ్గు నుండి మొదటి యూనిట్ పని ప్రారంభమగువరకు రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుచ్ఛక్తి కొరత వుండక తప్పదని, మిగతా కొత్తగూడెం విద్యుచ్ఛక్తి యూనిట్లు ఎగువ పీనేరులోని రెండు యూనిట్లు వరుసగా వచ్చే కొన్ని నెలలలో పని ప్రారంభించగలవని ముఖ్యమంత్రి చెల్లడించారు.

వాలుగో ప్రణాళిక చిత్తుముసాయిదా సమీక్షించి కొత్తగా 10 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి 95 వేల వ్యవసాయ కనెక్షన్లు అందించగలమని ఆయన చెప్పారు.

పద్దులపై చర్చ

శ్రీ నాదిశాల గోపాలకృష్ణయ్య (ఇండి) చర్చను ప్రారంభిస్తూ విద్యుచ్ఛక్తి లోటును రద్దు చేయాలని కోరారు. ఈ లోటు అవసరార్థతతో పనిచేస్తూ ఆర్థికంగా నష్టం తెస్తున్నదని, ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకొని విద్యుచ్ఛక్తి రేటును పెంచుతున్నదని దేశంలో ఎక్కడా లేనంతగా విద్యుచ్ఛక్తి మాటిమాటికి ఆగిపోతున్నదని శ్రీ వావిలాల విమర్శించారు

శ్రీ పి గున్నయ్య (కాం) గ్రామాలలో మరిఅంతవాడలలో విద్యుచ్ఛక్తి ఉచితంగానరఫరా చేయాలనికోరారు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (కమ్యూ) శ్రీ యం. రామగోపాలరెడ్డి (వే డే) శ్రీ చలపతిరావు కూడా చర్చలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం

కేంద్ర ప్రభుత్వం నైవేలీవద్ద 400 మె. వా. నుండి 600 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికోసము పెట్టుబడి పెట్టింది. మద్రాస్‌లాగానే మిగతా నాలుగు రాష్ట్రాలకు న్యాయం జరగాలంటే కేంద్ర సమానముగా విద్యుత్ కేంద్రాలను వెలకోల్పాలని శాసనగత మూడేళ్ళ నుండి దక్షిణ కౌన్సిల్ సమావేశములో కోరుతూవచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో వెనకబడివుందని, వాల్గో ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకాలకు రూ. 200 కోట్లు కేటాయించారని ముఖ్యమంత్రి చెల్లడించారు

అతరాత్రి పద్దులను శాసన సభ ఆమోదించినది.

....

"ఋతుసంహిత"కు రాష్ట్ర అకాడమీ బహుమతి

శ్రీ మేడవరం

వెంకటనారాయణశర్మ రచన

హైదరాబాదు, మార్చి 28

"ఋతు సంహిత" అను పరిశోధనాగ్రంథానికి గాను శ్రీ మేడవరం వెంకట నారాయణశర్మకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి "తెలుగు కావ్యాలలో ఋతువర్ణన" గురించిన ఉత్తమ గ్రంథానికి రు 2 వేలు నగదు బహుమతిని ప్రకటించింది. షేక్స్‌పియర్ సాహిత్య విమర్శా గ్రంథానికి ఉద్దేశించిన బహుమతి నిర్ణయం శాస్త్రీయ ప్రకటిస్తారు.

పబ్లిక్ రంగం సంస్థల అధిపతుల సమావేశం

శ్రీ ఎస్. కె. దేవ ప్రారంభోత్సవం

న్యూఢిల్లి, మార్చి 28

పబ్లిక్ రంగంలో యేర్పాటుచేయబడిన సంస్థల అధ్యక్షులు, జనరల్ మేనేజర్ల సమావేశం నేడు ప్రారంభమయింది. రెండురోజులపాటు ఈ సమావేశం సాగుతుంది ఇది గనులు, ఖనిజాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంక్రింద జరుగుతున్నది

గనులు, ఖనిజాల శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. దేవ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

పబ్లిక్ రంగంలో యేర్పాటుచేయబడిన సంస్థలలో సిబ్బంది విషయం గురించి వేర్వేరు స్థాయిలలో అభ్యర్థులను ప్రవేశపెట్టుకోటం గురించి, సామర్థ్యం ప్రదర్శనకు బహుమతులిచ్చే పద్ధతుల గురించి, ఈ సమావేశంలో చర్చిస్తారు. అంతేకాకుండా ప్రాథమిక శిక్షణ, సర్వీస్‌లో వుండగా శిక్షణ, ప్రత్యేక ప్రవీణ్యం గడించటానికి శిక్షణ, పబ్లిక్ రంగంలో యేర్పాటుచేయబడిన సంస్థల శీఘ్రతరాభివృద్ధి మొదలగు విషయాలను గురించి కూడా ఈ సమావేశం చర్చిస్తారు.

ఈ సంస్థలలో తయారయ్యే వస్తువులకు మార్కెట్ కొరకల్పాలు శ్రద్ధ గించే విషయం గురించి ఇతర విషయాలు గురించి కూడా దీనిలో చర్చిస్తారు.

భారత్ అప్రమత్తంగా వుండాలని శ్రీ కుంజ్రూ హెచ్చరిక

హైదరాబాదు, మార్చి 28

పాకిస్తాన్ దురాక్రమణకు లోనుండా భవిష్యత్తులో రైతాంగ శత్రువులను మన దాడిచేసే ప్రమాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొడానికి భారత రక్షణ వ్యవస్థ పటిష్టం కావలసిన అవసరముందని నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ సర్వేంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డా. హృదయనాథ్ కుంజ్రూ హెచ్చరించారు.

పాకిస్తానియా పట్టణాలు సంఘం అధ్యక్షుడు ఇక్కడ గోష్ఠిలో వారు "తాష్కెంట్ ఒప్పందం" పై ప్రసంగిస్తూ తాష్కెంట్ ఒప్పందాన్ని మరం అవుతుందనిచెప్పి పాకిస్తాన్‌లో అధిక సంఖ్యాలు వ్యతిరేకించారని అన్నారు. ఇటీవల అయూబ్ ఖాన్ ఉపన్యాసాలు ఖాన్ వ్యతిరేక ధోరణి మాత్రమే వ్యక్తంచేస్తున్నాయని, భారతదేశం తన దాగతా చర్యలలో వుండక తప్పదని శ్రీ కుంజ్రూ అభిప్రాయపడ్డారు

ఎన్నికల ప్రచారానికై రు. 25 లక్షల నిధి

సేకరించడానికి రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

హైదరాబాదు, మార్చి 28

1967 వరలో ఎన్నికల ప్రచారానికై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి ప్రజలనుండి రు. 5 రు. 10 చొప్పున దాదాపు 25 లక్షల రూపాయలను వేరకించడానికి నిర్ణయించినది. ఈరోజు గాంధిభవన్‌లో శ్రీ పి శివ్మారెడ్డి అధ్యక్షతన ఎ.ఐ.సి.సి. కార్యవర్గం సమావేశమైంది.

కాశీవాడలో మే మొదటివారంలో రాజకీయసమావేశ జరపడానికి కార్యవర్గం మరో నిర్ణయాన్ని తీసుకున్నది. కేంద్రప్రభుత్వ జారీ విమానయాన మంత్రి శ్రీ నిజలింగప్ప రెడ్డి అధ్యక్షత వహించే ఈసభకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ప్రారంభోత్సవం చేస్తారు.

1930నుండి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చరిత్రను ప్రాయదానికి శ్రీయుతులు శ్రీ బ్రహ్మానందరెడ్డి సుబ్బారావు దిగంతి అగ్గిరాల శాస్త్రి గారలతో కూడుకొన్న ఉపసంఘాన్ని ఎ.ఐ.సి.సి. కార్యవర్గం నియమించినది.

దాదాపు 82 కార్మిక సంఘాలు వీరిని కంట్రోలు చేస్తున్నాయి.

గతరాత్రి తమ కోర్కెలగూర్చి తుది నిముషంలో పరిష్కారం కుదరడంవల్ల వాల్గులతల మంది ఎస్. టి. సి లు ఉపాధ్యాయులు వాల్గనవతరగతి ఉద్యోగులు నేడు సమ్మెచేయలేదు.

గుంటూరులో ఆర్.టి.సి పనివారలంతా నేడు పనిమానివేశారు. ఈ రోజు బస్సుస్టాండు నిర్మానుష్యంగా సందడిలేకుండా కాళ్ళాడింది. ఆర్.టి.సి వర్కర్లు ఇతర పరిశ్రమలవారు నివాసాలుచేస్తూ పెద్దఎత్తు రేగింపు నిర్వహించి ప్రధానమంత్రి శ్రీ నందా, రక్షణ మంత్రి శ్రీ చవాన్ కు తమ కోర్కెలు తెలిపారు. గుంటూరులోపూర్తి హర్తాల్ జరిగింది బస్సులు రిక్షాలు ఏవీ నడవలేదు. హైదరాబాదు సికింద్రాబాదు జంటనగరాలలోను ఇతర దీర్ఘపాట్ల పయినను నేడు ఆర్. టి. సి. బస్సులు రెండువేలు పనిచేయకుండన రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు మూడున్నర లక్షల రూపాయలరాబడి నష్టమైంది. ఆర్. టి. సి. బస్సుల పయి జంటనగరాలలో రోజుకు నగటున యేడులక్షల ప్రయాణికులు రాకపోకల సాగిస్తుంటారు, కార్పొరేషన్ ఉద్యోగులు 20 వేల మంది లోనను కరువుభత్యం హెచ్చింపు కోరుతున్నారు. గుంటూరులోనేకాక కర్నూలు ఏలూరు మరి పట్టణాలలోను డిపోలలో కూడా పూర్తి హర్తాల్ జరిగింది.

నేడు మూడువేల పదుకుండల మంది విద్యుచ్ఛక్తి వాటర్ వర్క్సు పిడబ్ల్యుడి, వర్క్‌షాప్ పనివారలు కరువుభత్యం హెచ్చింపుకై నేడు సమ్మెజరిపారు. వీరి సమ్మెవల్ల విద్యుచ్ఛక్తి నీటి సరఫరాకు ఎట్టి అంతరాయం కలుగలేదు.

రాజ్యసభకు శ్రీయుతులు సంజీవరెడ్డి, చాగ్లాల ఎన్నిక

అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ బసవపున్నయ్య ఓటమి: మితవాది శ్రీ భద్రం ఎన్నిక

హైదరాబాదు: మార్చి 28

ఆంధ్ర శాసనసభ నియోజకవర్గము నుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో అతివాద కమ్యూనిస్టునాయకులు శ్రీ బసవపున్నయ్య ఓడిపోయారు. వీరితప్ప మరకూ రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం డిప్యూటీగానిర్మాణం చేయబడిఉన్నారు.

కేంద్రప్రధాని సూచనయానుసారంగా శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికయినారు

ఈ ఎన్నికలలో ఆరుగురు అభ్యర్థులు ఎన్నికయినారు. వీరిలో ఐదుగురు కాంగ్రెసువారు; ఒక్కరు మితవాద వర్గ కమ్యూనిస్టు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ పి యం. దేవదాండే డిపాజిటు నష్టపోయారు.

ఎన్నికయినకాంగ్రెసు అభ్యర్థులలో శ్రీయుతులు నీలంసంజీవరెడ్డి, అక్బరుద్దీన్ ఖాన్, కోటపుల్కయ్య, కె పి బాగిరెడ్డి, మల్లికార్జునరావులున్నారు.

ఈఎన్నికలలో స్వతంత్ర పార్టీ వారు ఎవరికీ ఓటుచేయలేదు.

మహారాష్ట్ర శాసనసభ నియోజకవర్గంనుండి కేంద్ర విద్యామంత్రి రాజ్యసభకు ఎన్నికైనారు. వీరుకాక ఐదుగురు కాంగ్రెసువారు. రిపబ్లిక్ పార్టీకి చెందినవారొకరూ ఈ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

కుటుంబనియంత్రణ ఆపరేషనులు జరిగాయని మద్రాసులోపలి ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తికి నగదు సహాయాన్ని రు 10 నుండి రు 30 కి పెంచడంమంచిదేనని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్ తెలియచేశారు.

మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ తిరుపతి ముర్రిపాళ్ళలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కృష్ణయ్య అనువర్తికి ఇనుప పెట్టెలో సుండి 1966 ఏప్రిల్ 14వ రు. 24590 డబ్బును దొంగిలించినట్లు తెలిపారు.

వ్యాపారస్థులు స్వర్ణకారులకు కోటి 10 లక్షలు సహాయం

రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల విశేషాలు

హైదరాబాదు, మార్చి 28

వృత్తులుకోల్పోయిన స్వర్ణకారులకు సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం 64.65 సంవత్సరాలలో 80 లక్షలు చొప్పున 65-66లో 50 లక్షలు మంజూరయినట్లు రాష్ట్రార్థిక మంత్రి డా. యం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో స్వల్పవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. 65.66లో జిల్లావారీగా ఈ సహాయధనం చేరుచేయుచు వివరాలను కూడా ఆయన అందజేశారు.

ఈధనాన్ని ఆయాజిల్లా పరిషత్తులు పంచిపెడ్డి చేస్తాయి.

వ్యక్తిగతంగా స్వర్ణకారులకు ఎట్టి ఋణాలూ మంజూరు చేయరాదని కృష్ణాజిల్లా పరిషత్తు స్థాయీసంగము తీర్మానించింది.

మున్సిపాల్టీలు వాటర్ వర్క్సు, డ్రయినేజీవర్క్సు కొనసాగించేందుకు ఋణాలు వాణిజ్యదారా రాష్ట్రప్రభుత్వం తీసుకోకుండ సంస్థకు లోబడేట్లు మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

1965లో లోడ్‌వుడు ఉత్పత్తి 58880 ఘనపుటడుగులని ఆయనే మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ పథకము నిమిత్తం తుంగభద్రలోర్డు తరపున తెప్పించిన టర్బయినులు పెవు అతుగానుకు రు 28500 లు మెకరేడ్ చెల్లించినట్లు ముఖ్యమంత్రి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెల్లడించారు 1955లో ఈ టర్బయినులు, పైపులు తెప్పించబడ్డాయి.

పరిశ్రమల మంత్రి డా. చెన్నారెడ్డి రాష్ట్రంలోని మల్బరీపిల్కు పరిశ్రమను గురించి నేడు శాసనసభలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అవుతున్న పిల్కు 44 17 కిలో గ్రాములనిగా పరిశ్రమలకై కేంద్రం 63-64లో రు. 9878 లు ఋణంగాను రు 52758 లు గ్రాంటుగాను మంజూరు చేసిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ చెనుకబడినతరగతుల అర్థిక సహాయ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 63-64లో వివిధ సహాయాల పథకాల నిమిత్తం రు. 149345 లు మంజూరు చేసింది. వివిధ పథకాల నిర్వహణకుగాను ఖర్చునిమిత్తం మరో 15 వేలు మంజూరయ్యాయి. ఈసంస్థ రద్దు చేయబడలేదు అని శాసనసభలో పరిశ్రమలమంత్రి చెల్లడించారు.

1965లో రాష్ట్రంలో 15438 పశువులు కాలుగు శాసనసభ నియోజకవర్గంనుండి ఆరుగురు కాంగ్రెసు అభ్యర్థులూ, ఒక అతివాద కమ్యూనిస్టు ఒక మితవాద కమ్యూనిస్టు ఒక రివల్యూషనరీ సోషలిస్టు అభ్యర్థి ఎన్నికైనారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

తమ బ్యాంక్ కార్యాలయంలో

(మైసూర్ స్టేట్, రాయ్‌చూర్ జిల్లా)

లింగ్‌సుగర్‌లో

28-3-1966 న

ప్రారంభించబడినదని తెల్పుటకు సంతసించుచున్నారు

హైదరాబాదులో "విదూషకుడి ఆత్మహత్య"

నాట్యవిద్యాలయం రిపర్టరీ అధ్యర్యాన

(మా విలేఖరి)

హైదరాబాదు, మార్చి 28

విశ్వకళా కేంద్రంగ ఉత్సవం సందర్భంలో ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘము వారి నాట్య విద్యాలయం రిపర్టరీ అధ్యర్యాన నిన్న సాయంత్రం రవీంద్రభారతి భవనం రెండో అంతస్తుపై "విదూషకుడి ఆత్మహత్య" నాటికను ప్రదర్శించారు.

నాట్యవిద్యాలయం డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. కృష్ణ అతిథులకు స్వాగతం పలుకుతూ నాట్య విద్యాలయం, కార్యకలాపాలను వివరించారు. నాట్య సంఘము ప్రధానకార్యదర్శి శ్రీ మామిడిపూడి ఆనందం (శాసనమండలి ఉపాధ్యక్షులు) ఉపన్యసిస్తూ నాటక ప్రదర్శనలు విజయవంతముగా జరగాలంటే ప్రేక్షకుల సహకారం ఎంతో వుండాలని అన్నారు. రంగస్థలంపైన నటుడు ప్రేక్షకుల రసస్పందనం అనుసరించి ప్రతిభావంతముగా నటించగలడని, ప్రేక్షకులు నాటకం చూసేటప్పుడు సరియైన రీతిలో తమ రసస్పందనాన్ని వ్యక్తంచేయాలని ఆయన కోరారు.

తరువాత శ్రీమంత్రి శ్రీనివాసరావు పరిచయం చేస్తూ "విదూషకుడి ఆత్మహత్య" నాటికను గురించి వివరించారు.

జీవితానికి అర్థము లేదని, అదే భావాన్ని ఈ నాటిక వెల్లడిస్తున్నదని ఆయన అన్నారు.

నాట్య విద్యాలయములో నటనలో శిక్షణపొందుతున్న విద్యార్థులు ఈ నాటికను ప్రదర్శించారు. శ్రీ శ్రీ రేడియో నాటికను రంగస్థలానికి అనువుగా శ్రీ అబ్బూరి గోపాలకృష్ణ తయారుచేశారు. శ్రీ శ్రీ కవితలను చేర్చి ప్రత్యేకించి నాటికలో ప్రేక్షకుడ్ని నాటి "కోరస్"గా విధిస్తచేయడం ప్రత్యేకఆకర్షణ.

నటులలో "ఆటంబం" పాత్రధారి భావాభివ్యక్తీకరణ, హావభావ పోషణ సందర్భోచితంగా జరిగింది. ప్రయోక్త పాత్రధారి "దూకుడు"గా నటించాడు ఇక విదూషకుడు చివరలో తేలిమాట్లాడేటప్పుడు మరి విరసనముగా కనిపించాడు.

బృందగీతములోని పలుగురు నటులలో శ్రీ రసింధరెడ్డి హావభావప్రదర్శనం కవితాత్మకం గంభీరంగా- విషాదంగా వుంది మిగతా ముగ్గురి విగ్రహాలు, కంఠం ఆపాత్రలకు సరిపోలేదు. ఈ ప్రదర్శనం విశాలమయిన రంగస్థలంపై జరిగితే మరింత శాస్త్రీయంగా, విజయవంతముగా జరిగే సూచనలు ఉన్నాయి.

—

రొట్టెల బేకరీల నిషిత్తం ఆస్ట్రేలియా నుండి యంత్రాలు

వచ్చేనెలలో మనదేశానికి చేరుతాయట

న్యూఢిల్లీ, మార్చి 28

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ అహమ్మదాబాదు. కొచిన్ నగరాలలో ఆరు ఆధునాతన బేకరీల్ని స్థాపించడానికి నిర్వహించడానికి యేర్పాటయిన ప్రభుత్వస్థాయి కార్పొరేషన్ అజేరీలకుగాను అవసరమైన యంత్రాలను వచ్చేనెలలో అందుకొంటుందని తెలుసున్నది. ఈ యంత్రాలు ఆస్ట్రేలియానుండి లభిస్తాయి.

ఈ బేకరీల్లో తయారయ్యే రొట్టెలలో ప్రోటీన్‌లు, విటమిన్‌లు కూడా చేరుస్తారట

ఈ రొట్టెలు తిను కొన్నవారికి గోధుమరోగం తగ్గిస్తారాఅన్న ప్రశ్నకు అహారశాఖవారు మంత్రి శ్రీగోవిందమీనన్ "లేదు"అని రాజ్యసభలో జవాబిచ్చారు.

బొంబాయిలో పర్యాటయ్యే కేకరీలో ఒక్కొక్కటి 4 వందల గ్రాము ఇండే 70 వేలరొట్టెలు దినాలికి తయారవుతాయి. అలాగే మిగిలిన 5 బేకరీల్లో 35వేలరొట్టెలు తయారవుతాయి.

—

ట్రాన్స్‌వాల్ బంగారు గనుల్లో ప్రమాదం

11 మంది గల్లంతు

ట్రాన్స్‌వాల్, మార్చి 28

గత శుక్రవారం జాన్సర్టన్‌విల్లేలోని బంగారు గనుల్లో 5,250 అడుగుల లోతున జరిగిన ప్రమాదంవల్ల చాలామంది ఆఫ్రికన్ గనికార్మికులు లోపలచిక్కుపడిపోయారు.

రక్షణదళాలవారు చాలామందిని సజీవంగా వైకితీసుకవచ్చారు. కాని లోపల ప్రేలుడుకూడా జరిగినందున 11 మంది గల్లంతుఅయ్యారు ఇద్దరి శవాలను పైకి తీసుకరావడం జరిగింది. ప్రమాదము లోపల విరిగిపడిన కొండ తరియను తొలగించి మిగతావారిని వెలికి తీయాలని రక్షణదళాలు ప్రయత్నిస్తున్నాయి.

లాండ్రీ వత్సరాది సం॥
చైత్రి శుద్ధ సప్తమి
వ 2-51 మృగశిర ఉ 10-56
రాత్రి 7-8 మొ: 8-43 వరకు
తిథి 7+8 ద్వయం
(శాలివాహనశకము: 8-1-1888)
29-3-1966 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

29 మార్చి 1966 మంగళవారం

సమ్మె విరమణ

—(ఎ)—

మొన్నరాత్రి రాష్ట్ర ప్రభుత్వానికి - ఉద్యోగుల ప్రతినిధులకు మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితముగా తుది తుణములో పరిష్కారము కుదిరి రాష్ట్ర ప్రభుత్వపు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నిన్న జరుగవలసి యుండిన సమ్మెను విరమించుకొనినారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య పరిష్కారము కుదురడము, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర స్థాయిలో జరుపదలచిన సమ్మెను విరమించుకొనడము మహావహమైన విషయము. రాష్ట్ర ప్రభుత్వపు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణముగా అధికమైన కరువుభత్యముకొరకు — కేంద్ర ప్రభుత్వము యిచ్చు చున్న కరువు భత్యము నీయవలెననికొన్నాళ్ళ నుండి జరుపుచున్న ఆందోళన చివరకు శాంతియుత పరిష్కారము ద్వారా అందరికి సంతృప్తికరముగా అంతము కావడము రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల శ్రేయస్సును, రాష్ట్ర ప్రజల శాంతి భద్రతలను కోరుచున్న వారందరికి సంతోషము కలిగించగలదు రాష్ట్ర ప్రభుత్వపు నాన్ గెజిటెడ్ ఉద్యోగులవలె నే ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల కార్మికులు గూడ పని నిలుపుదల చర్యను విరమించగలరని మేము విశ్వసించుచున్నాము.

నిజానికి, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగములో కీలకమైన పాత్రను నిర్వహించుచున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, పారిశ్రామిక ఉత్పత్తుల పెరుగుదలకు ప్రధాన కారకులైన కార్మికులు కార్యాలయాలను, యంత్రాగారాలను వదిలిపెట్టి, పనిని వదలివేసి, దైనందిన జీవన వ్యవస్థను స్తంభింపజేసి ప్రభుత్వము నీకు రావలసిన మొత్తము అభిమతీయము కాదు. చివరకుణము వరకు ఉద్రిక్తతలు పెరుగడము, ఒకరినొకరు విమర్శించుకొనడము, ప్రజా నిత్య జీవనానికి చిక్కులు యేర్పడి రాష్ట్రములో అసాధారణ పరిస్థితి తలయెత్తెడి అవకాశాలు కలుగడము కోరదగినది కాదు. ఇటువంటి ఉద్రిక్త వాతావరణమువలన శాంతిభద్రతలకు యెంతటి ప్రమాదము యేర్పడగలదో మనకు యిటీవల యితర రాష్ట్రాలలో జరిగిన సంఘటనలవలన స్పష్టమైనది.

రాష్ట్ర ప్రభుత్వము దాదాపుగా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కోరికలను అంగీకరించి కరువు భత్యాన్ని పెంచడానికి, తదితర భత్యాలను యివ్వడానికి అంగీకరించినది. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కోరికలు, ప్రభుత్వ పరిశీలనా న్యాయ ప్రతిపాదనల వివరాలు యెట్లున్నప్పటికిని ధరల పెరుగుదలకు అనుగుణముగా తక్కువ వేతనాలవారికి, కార్మికులకు వేతనాలు పెరగడము, ధరలు స్థిరీకరించబడడము చాల అవసరము. ఈ విషయములో, కనీసము యికముందైనను, కేంద్ర ప్రభుత్వమును ఆదర్శముగా తీసుకొని, ఉద్రిక్తతలు పెరిగి పరిస్థితులు విషమించెడి స్థాయికి రాకముందే ఉద్యోగుల సమంజసమైన కోరికలను గౌరవ ప్రదముగా అంగీకరించడము పరిపాలనా సమర్థత దృష్ట్యా అత్యంతావశ్యకము, ప్రీతిసారి. ప్రభుత్వోద్యోగులు, కార్మికుల జీవన సమస్యలు రాజకీయాలకు అలవాలము కాకుండా కేవలము ఆర్థిక పరిస్థితుల ప్రాతిపదికన మీద నే, వారంభ దశలోనే పరిష్కారము కాగలవని ఆశించుచు ప్రస్తుతము కుదిరిన పరిష్కారాన్ని హర్షించుచున్నాము.

నహ్యదయతతో ఇవ్వని భూదానం

హైదరాబాద్, మార్చి 28

"భూదానోద్యమం క్రింద లభించిన భూమిలో మూడవవంతు సాగుకు అనుకూలముగా లేదని వివాదాల్లో ఉన్నదని తెలుస్తున్నది. దానముగా లభించిన 2 42,952 ఎకరాల్లోనూ 86,865 ఎకరాలభూమి ఈ తరగతి క్రింద వస్తుంది". అని భూదాన, గ్రామదాన చట్టాన్ననుసరించి నెలకొల్పబడిన ఆంధ్రప్రదేశ్ భూదానయజ్ఞ మండలి వైస్‌ఛైర్మన్ శ్రీ ఉమ్మెత్తల కేశవరావు యు.పి.యస్. విలేఖరికి వెల్లడించాడు.

ఈదగా ఎక్కువగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జరిగిందని కృష్ణాలో లభించిన 8100 ఎకరాల్లో 7600 ఎకరాలు గుంటూరువారు దానముచేసిన 5088 ఎకరాలలో 4800 ఎకరాలు కోర్టు వివాదాలలో ఉండటమో సాగుకు పనుపడకపోవటమో జరిగిందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా నుంచి లభించిన 82098 ఎకరాలలో 20815 ఎకరాలు సాగుకు అనుకూలముగా లేవు.

సహృదయతతో సాగుకు అన్ని విధాలా తగినది ఎటువంటి వివాదము లేనట్టి భూమిని దానంచేయాలని నిజామాబాద్, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు, అనంతపురంజిల్లాకు దక్కింది.

అసలు ఈ భూదానోద్యమానికి నల్గొండజిల్లాలోనిపోరాటంపుట్టిల్లు; 1951లో నాటి కమ్యూనిస్టులు తలపెట్టిన హింసాకాండల్లో అశాంతిలోనయిన ప్రాంతాలలో శాంతిని ప్రతిష్ఠించటానికి పర్యటించిన శ్రీ వినోబా భావేతో లోధివృతం క్రింద బుద్ధునికి జ్ఞానోదయం కలిగినట్లు భూదానోద్యమ ఉహ జన్మించింది.

(యు.పి.యస్)

ఇండోనేషియాలో నూతన మంత్రిపర్గం

గురు ఉపమంత్రులతో

ప్రెసిడియమ్

సింగపూర్, మార్చి 28

ఇండోనేషియాఅధ్యక్షుడుసుకర్నో నూతన మంత్రివర్గములోని 6 గురు డిప్యూటి మంత్రుల ప్రెసీడియమ్ వుండగలదని ప్రకటించాడు. సుకర్నో స్వయంగా ప్రధాన మంత్రి పదవిని నిర్వహిస్తాడు. మాజీ రక్షణ మంత్రి, సర్వసైన్యాధికారి అయిన జనరల్ నాహాసిన్ 'మలేషియాను అణిచే' ఉద్యమానికి వాయకుడిగా వుండాలని ప్రకటించాడు.

గత కొన్ని రోజులనుండి ఇండోనీషియా విద్యార్థులు వరుసగా పెకింగ్ శక్తులయిన మంత్రులకు విరుద్ధముగా నిరసన ప్రదర్శనలు జరిపి ఇండోనీషియాలోని సైన్యానికి తలనొప్పి కలిగించడంవల్ల సుకర్నో రాజ్యాధికారాన్ని ఇటీవల సైన్యానికి అప్పగించిన అంశం పాఠకులకు తెలిసినదే.

+

బాలసరస్వతి గ్రంథాలయం స్వీకారోత్సవము

హైదరాబాదు, మార్చి 28

శ్రీ బాలసరస్వతి ఆంధ్రభాషా నిలయము (గౌలిగూడ చమన్) లో శాఖానిలయాన్ని లోకల్ బైబ్రరీ అథారిటీ (హైదరాబాదు)కు అప్పగించే సందర్భంగా స్వీకారోత్సవము 29వ తేది మంగళవారం సాయంత్రం 6-30 గంటలకు జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థికమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ గ్రంథాలయం 1932లో స్థాపించబడి 48 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్నది.

దక్షిణ వీట్నాంలో సివిలియన్ ప్రభుత్వానికై ఆందోళన

20 వేల మంది బౌద్ధుల ప్రదర్శనలు

సైగాన్, మార్చి 28

20 వేల మంది బౌద్ధులు నిన్న ఇక్కడ హ్యూ నగరంలోని ఉత్తర భాగపు వీధులలో దక్షిణవీట్నాంను పాలిస్తున్న సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీఎత్తున నిరసన ప్రదర్శనలు జరిపారు.

వీరితోపాటు సైనిక యూనిఫారాన్ధరించిన సభ్యులలోవున్న దక్షిణవీట్నాం సైనికులు కూడా అమెరికన్ వ్యతిరేక బ్యానర్‌లను ప్రదర్శించారని అక్కడివుండి చూసిన వర్గాలు వెల్లడిస్తున్నాయి.

సైగాన్‌కు 400 మైళ్ల దూరంలో వున్న విశ్వవిద్యాలయ నగరములోని బౌద్ధ నాయకులు ప్రదర్శనలను ఏర్పాటు చేశారు దక్షిణ వీట్నాంలో వెంటనే సివిలియన్ ప్రభుత్వాన్ని నెలకొల్పాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

ఈ బౌద్ధ ప్రదర్శకులు దాదాపు 2 గంటలపాటు నగరంలోని ముఖ్య వీధులగుండా వరుసగుంటూ వెళ్ళారు. ఆతర్వాత నగరం శివార్లలోని ప్రధానమైన బౌద్ధ వగోడాలో వీరంతా సమావేశమైనారు.

--

పశ్చిమబెంగాల్ కళాశాల ఉపాధ్యాయుల సహాయ నిరాకరణోద్యమం

కలకత్తా, మార్చి 28

పశ్చిమ బెంగాల్‌లో 1963లో జరుగనున్న కళాశాలల పరీక్షలకు సహాయ నిరాకరణను కొనసాగించాలని నిన్న పశ్చిమబెంగాల్ కళాశాలల విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులసంఘం నిన్న నిర్ణయించింది

క్రమసంఘం ప్రతిపాదించిన డిమాండ్లను నెరవేర్చకుండా వైముఖ్యాన్ని ప్రదర్శిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకోకతప్పలేదని ఉపాధ్యాయుల సంఘం ప్రకటించింది.

లెక్చరర్ లకు రూ. 350-950 స్కేలులో ట్యూటర్‌లు, డిమాన్స్ట్రేటర్ లకు రు. 250-550 స్కేలులో జీతాలు పుండాలని ఈ సంఘము కోరుతున్నది

--

సమష్టి సంప్రదింపులు, పరిష్కార తీర్పు

తంతి తపాల శాఖలో

ప్రవేశపెట్టగలమని శ్రీ సత్య నారాయణ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28

సమష్టి సంప్రదింపులు జరిపి, విధిగా పరిష్కార తీర్పునకుపనే విధంగా కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ ప్రకటించగానే, తంతి తపాలాశాఖలో అమలుజరుపబడుతుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పార్లమెంటులో జరిగిన తంతి తపాలా ఉద్యోగుల జాతీయసమాఖ్య కాలాపు మండలి పదవ సమావేశాన్ని ప్రారంభిస్తూ వెల్లడించారు. పాలక వ్యవహారాలలో ఉద్యోగులు పాలుపంచుకుని, వారి కాలాపుకు కష్ట సుఖాలను చవిచూడాలని మాము ఎంతో ఆతురతతో వున్నామని, ఉద్యోగులకు గరిష్ఠ స్థాయిలో సకలసౌకర్యాలూ కల్పిస్తే, నిబ్బందీ సంతృప్తి చెంది, ఎంతో శక్తి సామర్థ్యాలతో పనిచేస్తారని కూడ శ్రీ సిన్హా చెప్పారు.

తంతి తపాలాశాఖ నిబ్బందీ గృహ వసతి నిర్మాణ సంఘం నెలకొల్పబడినదనీ నిబ్బందికీ, కార్యాలయాలకు భవనాల నిర్మాణం కొనసాగుతున్నదని శ్రీ సత్యనారాయణ సిన్హా చెప్పారు ఈ కార్యక్రమానికి మొత్తం రు. 2.0 కోట్లు కావాలనీ ఆర్థిక పరిమితుల కారణంగా, నిబ్బందికి గృహ వసతి నిర్మాణానికి చతుర్థ ప్రణాళికలో రు. 15 కోట్లే కేటాయించబడినదనీ అంటే 8,800 ఇళ్ళు మాత్రం నిర్మించడం సాధ్యంకాగలదన్నారు శ్రీ సిన్హా.

మనదేశానికి సైన్యం, ప్రమాదం వుందనే వుందనీ, జాతి యావత్తూ దేశరక్షకు సన్నద్ధంకావాలనీ, లోగడ సాయుధ పోరాటంలో ఉద్యోగులందరూ అసమాన త్యాగాలనూ, పేనా విధతినీ ప్రదర్శించినందుకు అభినందిస్తున్నానని శ్రీ సిన్హా అన్నారు.

—

ట్రాక్టర్ శిక్షణ కేంద్రాలు

న్యూఢిల్లీ, మార్చి 28

దేశములోమరిన్ని ట్రాక్టర్ శిక్షణా కేంద్రాల్ని ఏర్పాటు చేసే విషయము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు నేడు రాజ్యసభలో కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా తెలియజేశారు

ఈ విషయమై యోమిరి రాష్ట్ర ప్రభుత్వాలకు వారాసనీ ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లనుండి జవాబులువచ్చాయి. అస్సాం, బిహార్, మైసూర్ల నుండి జవాబులు రాలేదు.

విలియమ్స్‌బర్గ్‌లో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రాక

విలియమ్స్‌బర్గ్, మార్చి 28

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న సాయంత్రం ప్యారిస్‌నుండి అమెరికా అధ్యక్షుని ప్రత్యేక విమానములో అమెరికా చేరుకున్నారు. ఆమె అమెరికాలో ఆరుదినాలుపర్యటిస్తారు. శ్రీమతి ఇందిరాగాంధి తొలుతలాంగ్లే సైనిక విమాన స్థావరంలోదిగి అక్కడనుండి హెలికాప్టర్‌లో రాజధాని విలియమ్స్‌బర్గు చేరుకున్నారు

వాతావరణ పరిణామాలవల్ల శ్రీమతి ఇందిర ప్రయాణంచేసిన అమెరికా వైమానిక శాఖ జెట్ విమానం 58 నిమిషాలు ఆలస్యంగా లాంగ్లే విమాన స్థావరం చేరుకుంది. అక్కడి నుండి శ్రీమతి గాంధి ప్రయాణంచేసిన హెలికాప్టర్ విలియమ్స్‌బర్గులో ఒక గోల్ఫ్ మైదానంలో దిగింది. ఆమె హెలికాప్టర్ దిగి టైటికి రాగానే ఎర్రరోజాలగుత్తి బహూకరింపబడింది. వలువుపు భారతీయులు ఇతర ప్రముఖులు భార్యభర్తాలలో శ్రీమతి ఇందిరా గాంధి పాల్గొగతం తెలిపారు. అక్కడినుండి కారులో శ్రీమతిఇందిరా గాంధి సమీపములోనే ఉన్న ఒక భవనానికి చేరుకుంది. అక్కడ ఆమె తొలి కార్యక్రమంగా తనను గురించిన చెలివిజన్ ప్రసారం తిలకించింది. శ్రీమతి ఇందిరాగాంధి ఆగమన సందర్భంగా "20 వసంతాల్లో ఈ మానవు మహిళ-ఇందిరాగాంధి" అనే చెలివిజన్ కార్యక్రమం ప్రసారమైంది.

ఈ కార్యక్రమం అనంతరం ఆమె భవనం టైటికి వచ్చి అక్కడ చలిలో నిలువబడి ఉన్న భారతీయుల్ని, అమెరికన్‌లను కలిసి వారి అభినందనలు స్వీకరించింది. కొంతసేపామె వారితో ముచ్చటించింది.

...

నాగపూర్ జౌళి కార్మికులసమ్మె విరమణ

నాగపూరు, మార్చి 28

నాగపూరులో వారముదినాలుగా సాగుతున్న వస్త్రాల మిల్లుల కార్మికుల సమ్మె నేటి ఉదయం విరమింపబడింది. నాగపూర్‌లోని రెండు జౌళిమిల్లులూ పూర్తి హాజరీతో నేడుపనిచేస్తున్నాయి.

కార్మిక సమస్యల్ని గురించి రాష్ట్ర కార్మిక మంత్రితో సంప్రదింపులందు వదిష్కారపూర్వకమైన హామీలుకలిగి నందున నాగపూర్ గిర్ని మజ్‌దూర్ సంఘం వారు సమ్మెనువిరమింపజేశారు.

శాసనసభలో అరగంట సేపు ప్రతిపక్షాల గైర్ హాజరు

హైదరాబాదు, మార్చి 28

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల పనిమానివేత ఉద్యమం అర్థరాత్రి సంప్రదింపులవల్ల కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి విరమింపబడినట్లు నేటి ఉదయం పత్రికల్లోను రేడియో ద్వారాను ప్రకటింపబడినప్పటికీ రాష్ట్ర శాసనసభ సమావేశం ఉదయం 8-30 కు ప్రారంభమైనప్పుడు ప్రతిపక్షాలవారు అరగంటవరకూ హాజరుకాలేదు

ప్రభుత్వోద్యోగుల ఉద్యమంపట్ల సానుభూతి సూచకంగా ఈవేళ శాసనసభకు ప్రతిపక్షాలవారు హాజరుకాలేమని నిన్ననే ప్రకటించి ఉన్నారు.

తొలుత ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలవారి పేరిటగల అనేక ప్రశ్నలు చేయబడవేలేదు. ప్రశ్నోత్తరాలకుగల గంట సమయంలో మొదటి అరగంటసేపు ప్రతిపక్షాలవారు హాజరుకానందున ఇలా జరుగగా మిగతా అరగంటసేపట్లో ప్రశ్నలకు జవాబివ్వాల్సిన మంత్రులు సభలో లేకుండా వెళ్ళారు. సభలో హాజరుగా ఉన్న ముఖ్యమంత్రి అందరు మంత్రుల తరపున జవాబులు చదివారు ఇక ఈవేళ అనుబంధ ప్రశ్నలు ఎవరూ వేయలేదు. మొత్తం ప్రశ్నోత్తరాల సమయమంతా నేడు 15 నిమిషాల్లో ముగిసింది.

ప్రతిపక్షాలవారు సమ్మెచేయడం అవిధమ పర్యవసానమని శ్రీ బుక్కలాపురం లక్ష్మణదాస్ (కాం) గిమార్కుచేశారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రతిపక్షాలు సమ్మెచేయడం జరుగరాదు. ఈవాడు జరిగిందంటే ప్రతిపక్షాలకు ప్రజాస్వామ్యంపట్ల నమ్మకంలేదని తెలిపోతున్నదని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు జవాబులెకూడా మీరు అవసరంలేదు వేస్తున్నారు. కాగెను ప్రభుత్వం తన వైఖరి ద్వారా ప్రభుత్వోద్యోగులు ప్రదర్శనలకు దిగేదాకా తెచ్చారు మేము ప్రజలతో పాటు ఉండాల్సిన వారము" అని అన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూ) ఎస్. జి. ఓల డిమాండ్లు న్యాయమైనవనీ కాబట్టి అడిగినట్లు పట్టి పానుభూతిగల తాము అసెంబ్లీని బాయ్‌కాట్ చేయడం మనకూడనీ రాత్రి కుదిరిన ఒప్పందంపట్ల తాము హర్షం తెల్లడిస్తున్నామనీ అందుకే తిరిగి శాసనసభకు హాజరైనామనీ అన్నారు.

శ్రీ కాట్టం శ్రీరామూర్తి (కాం) ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలవారు ఇలా ప్రదర్శనలు చేయవలసిన అవసరంలేదనీ ఇది ఆరోగ్యకరమైన చర్య కాదనీ అన్నారు.

ఈ సమస్యలో సేమల్ డెమోక్రాట్ల వాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, ప్రతిపక్షవాయకుడు శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు ఆక్షేపణతెలిపారు.

నిన్న శాసనసభ సమావేశం మధ్యాహ్నం 2 గంటవరకూ సాగినప్పుడు ప్రభుత్వానికి నిబ్బంది సంఘాల నాయకులమధ్య సాగుతున్న సంప్రదింపుల ధోరణి గురించి తెలియజేస్తే బాగుండేదని శ్రీ తెన్నేటి అన్నారు. గతరాత్రి పరిష్కారం కుదిరిన వెంటనే శాసనసభలో వివిధ పక్షాలనాయకులకు తెలిపి వుండవలసింది అయినా తెలియజేసి ఉంటే బాగుండేదని ప్రతిపక్షనాయకుడు శ్రీపిల్లలమర్రి వేంకటేశ్వర్లు అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి గతరాత్రి ఎన్.జి.ఓ.లతో జరిగిన ఒప్పందం వివరాలు తెలియజేయడానికి ఉపక్రమిస్తూ నేడు అందరూ సంతోషించాల్సినదినమైనా కొందరు అసంతృప్తిగా ఉన్నట్లున్నారు అని పేర్కొన్నారు. వెంటనే ప్రతిపక్షనాయకుడు శ్రీ వేంకటేశ్వర్లు "మేము అసలు మీ పార్టీలోనే కాదన్నారు" అన్నారు. ముఖ్యమంత్రి కొనసాగిస్తూ ప్రతిపక్షాలవారు ఎందుకు బుకాలు తడుముకుంటున్నారో తెలియదు వేవరిపేర్లు పేర్కొనలేదు అన్నారు.

రాత్రి కుదిరిన ఒప్పందం వివరాలు ముందుగా శాసనసభలో ఎందుకువెల్లడించజూశారోయిండీ ముఖ్యమంత్రి తెలిపారు. అసలు తనకూ నిబ్బంది సంఘాల నాయకులకూమధ్య సంప్రదింపులు అర్థరాత్రి జరిగాయనీ ఒప్పందముమీద సంతకాలుజరిగేసరికి అర్థరాత్రి కూడా దాటిపోయిందనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అర్థరాత్రి సమయంలో ప్రతిపక్షాల నాయకులకు తెలుపడము చాలా ఇబ్బందికరమనీ ప్రభుత్వోద్యోగులందరికీ నిర్ణయాలు తెలియజేయడమూ చాలా కష్టమనీ తక్కువలో తొలగించడానికేనేడు సెలవుదినముగా ప్రకటించాల్సి వచ్చిందనీ ముఖ్యమంత్రి తెలిపారు. పత్రికలకు విడుదలచేసిన ప్రకటనలో కూడాఒప్పందము కుదిరిందనీ నేడు సెలవుప్రకటించబడిందని మాత్రమే తెలుపబడింది. అప్పటి పరిస్థితులప్రకారం తక్కినిన ప్రకటన అవసరం మిగతా ఒప్పందం వివరాలన్నీ అసెంబ్లీలో ప్రకటిస్తానని తెస్తాను కూడా అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఒప్పందం వివరాలను అనంతరము ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో తెలిపారు. (ఈవివరాలు నేటి ఉదయము పత్రికల్లో ప్రచురితమయ్యాయి.) రోడ్డురవాణా సంస్థ నిబ్బంది విషయంలో ఎంతకరువుభత్యం ఇవ్వగలిగేది ఆర్.టి.సి. అధికారులు మాత్రమే నిర్ణయంచగలరనీ ఇక విద్యుచ్ఛక్తి శాఖ నిబ్బంది విషయంలో కూడా ప్రభుత్వ సర్వీసుల్లోఉన్నవారికి రాతి ఒప్పందం అమలుఅవుతుందనీ మిగిలిన వారికి ఎలక్ట్రిసిటీ బోర్డు నిర్ణయం తీసుకుంటుందనీ ఈఒప్పందం వర్క్‌ఛార్జడ్ ఉద్యోగులకు కూడా వర్తిస్తుందనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వేసిన ప్రశ్నకుజవాబిస్తూ కొత్తఒప్పందం దృష్ట్యా ఆహార ధాన్యాల సబ్సిడీల్ని ఎత్తివేయడం సమంజసమని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనకు డిమాండ్

50 మంది ప్రతిపక్ష సభ్యులచే కేంద్రానికి విజ్ఞప్తి

భూపాల్, మార్చి 28

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని మధ్యప్రదేశ్ శాసనసభలోని జనసంఘ, ప్రజా సోషలిస్టు ఇండిపెండెంటులకు చెందిన 50 మంది సభ్యులు డిమాండ్ చేశారు.

నిన్న ఇక్కడ ప్రతిపక్ష విలేఖరుల సమావేశంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. శైలజేశ్వరి (జనసంఘం) ఒక ప్రకటనచేస్తూ బస్తర్ మాజీ పాలకుడు శ్రీ ప్రవీణ్‌చంద్ర భంజదేవ్ ఇంకా 12 మంది ఆదివాసులు 'అనుమానాస్పద పరిస్థితుల్లో' చనిపోయారనీ కేంద్రం, ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో విచారణ జరిపించాలని కోరారు.

బస్తర్ అల్లరులను మీజో కొండలు నాగాలాండ్ అల్లరులతో పోల్చి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఆదివాసులను అవమానపర్చారని, ఆదివాసుల అమాయక హత్యను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నమని ఈ సభ్యులు విమర్శించారు.

పోలీసుల కాల్పులవల్లనే శ్రీ భంజదేవ్ ఇంకా 12 మంది చనిపోయి వుంటారని ఈ సభ్యులు అనుమానం వెలిబుచ్చారు.

జగదల్పూర్‌లో హర్తాళ్

బస్తర్ జిల్లా కార్యాలయంగా వున్న జగదల్‌పూర్‌లో స్వర్గీయ శ్రీ ప్రవీణచంద్ర భంజదేవ్ జ్ఞాపకార్థం నిన్నటిరోజు ప్రజలు మొత్తం హర్తాల్ జరిపారు.

గత శుక్రవారం బస్తర్ మాజీ పాలకుడు శ్రీ భంజదేవ్ భవనంవద్ద ఆదివాసులకు-పోలీసులకుమధ్య జరిగిన సంఘర్షణలో శ్రీ భంజదేవ్ ఇంకా 12 మందిని మృతిచెందిన దృష్ట్యా బాధం కల్పించుకొని అసలు ప్రతిపక్షాల వారంతా గైర్ హాజరై ఉన్నప్పుడు శాసనసభా కార్యక్రమం జరుపవలసింది కాదని అధ్యక్షులు తెలిపారు.

సభాధ్యక్షత వహించిన డిప్యూటీ స్పీకర్ ఆటువంటి నిబంధన ఏమీలేదన్నారు.

అప్పుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక ఉదాహరణను ప్రస్తావించారు. మునుపటి కేంద్ర రెప్రజెంటేటివ్ అసెంబ్లీలో రిజర్వేషన్లు బిల్లు ప్రవేశపెట్టబడినప్పుడు స్వర్గీయ పండిత మోతీలాల్ నెహ్రూ సాయక్షాన మొత్తం ప్రతిపక్షం వాకౌట్ జరపగా బిల్లుపై చర్చ జరిగే వీలు లేదని అప్పుడు అసెంబ్లీ అధ్యక్షుడుగా ఉన్న స్వర్గీయ వల్లభాయి పటేల్ రూలింగ్ ఇచ్చారు. ఆ విషయం ప్రస్తావించబడింది.

దానిపై డిప్యూటీ స్పీకర్ చర్చను నిరాకరించి ఎన్. జి. ఓలకు ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాన్ని గురించిన వివరాలు ప్రకటించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరారు.

అహార సమస్య పరిష్కారానికి "మూడోబలం"

అపరసమని శ్రీ జయప్ర

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

